ChimataMusic.com
Patha Patala Parnasala

# సిన్ని ఓ సిన్నీ.. ఓ సన్నజాజుల సిన్నీ

చిత్రం: జీవనజ్యోతి (1975)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

సిన్ని ఓ సిన్నీ.. ఓ సన్నజాజుల సిన్నీ

సిన్ని ఓ సిన్నీ.. ఓ సన్నజాజుల సిన్నీ.. ఓ వన్నెగాజుల సిన్ని

తుర్రుమని నువ్వెళ్ళిపోతే తూరుపు దిక్కు ఆపేస్తుంది

ఉరిమురిమి చూశావంటే ఉత్తర దిక్కు ఊపేస్తుంది

జింజిగిజింజిం జింజిగిజింజిం జింజిగిజింజిం జింజిగిజింజిం

ChimataMusic.com

సిన్ని ఓ సిన్నీ.. ఓ సన్నజాజుల సిన్నీ

Patha Patala Parnasala

చరణం 1:

కల్లబొల్లి మాటలతో అల్లరిపెడితే.. నన్నల్లరిపెడితే..

వెల్లువ గోదారిలా కమ్మేస్తాను.. నిన్ను కమ్మేస్తాను

గోదారి పొంగల్లే నామీదికి ఉరికొస్తే

గోదారి పొంగల్లే నామీదికి ఉరికొస్తే

రాదారి పడవల్లే తేలి తేలి పోతాను

జింజిగిజింజిం జింజిగిజింజిం జింజిగిజింజిం జింజిగిజింజిం

సిన్ని ఓ సిన్నీ.. ఓ సన్నజాజుల సిన్నీ.. ఓ వన్నెగాజుల సిన్ని

చరణం 2:

కొమ్మమీది చిలుకమ్మకు కులుకే అందం

ఈ కోనసీమ బుల్లెమ్మకు అలకే అందం

గూటిలోని గోరింకకు చాటు సరసం అందం

గూటిలోని గోరింకకు చాటు సరసం అందం

ఈ గుంటూరి పిల్లగానికి నాటు సరసం అందం

జింజిగిజింజిం జింజిగిజింజిం జింజిగిజింజిం జింజిగిజింజిం

సిన్ని ఓ సిన్నీ.. ఓ సన్నజాజుల సిన్నీ.. ఓ వన్నెగాజుల సిన్ని

చరణం 3:

పూతరేకుల తియ్యదనం నీ లేత సొగసులో ఉంది

పాలమీగడ కమ్మదనం నీ పడుచుదనంలో ఉంది

ChimataMusic.com

కోడెగిత్త పొగరంతా నీ కొంటె వయసులో ఉంది

Patha Patala Parnasala

కోడెగిత్త పొగరంతా నీ కొంటె వయసులో ఉంది

అందుకేనేమో..

ఆ.. అందుకేనేమో?

తుర్రుమని నేనెళ్ళాలంటే తూరుపు దిక్కు ఆపేస్తుంది

ఉరిమురిమి చూడాలంటే ఉత్తర దిక్కు ఊపేస్తుంది

జింజిగిజింజిం జింజిగిజింజిం జింజిగిజింజిం జింజిగిజింజిం

సిన్ని ఓ సిన్నీ..

సిన్ని ఈ సిన్ని.. నీ సన్నజాజుల సిన్నీ.. నీ వన్నెగాజుల సిన్ని

పున్నమిచంద్రునిలోనే నీ సిన్ని.. వెన్నెలై విరబూస్తుంది ఈ సిన్ని

సిన్ని ఓ సిన్నీ.. ఓ సన్నజాజుల సిన్నీ.. ఓ వన్నెగాజుల సిన్ని

ఆ ఆ ఆ హ హా.. ఆ ఆ ఆ హ హా